

నాసాలో సత్తాచాటిన శ్రీ చైతన్య కృష్ణలంక శాఖ విద్యార్థులు

వివరాలు 8లో

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 11 ఏప్రిల్ 2025 పేజీలు 8

### పేదలను ఇబ్బంది పెట్టకుండా..

# మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి



- మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి
- మున్సిపల్ కమిషనర్లు ఫీల్డ్ విజిట్ తప్పనిసరిగా చేయాలి
- అన్న క్యాంటీన్ల నిర్వహణ సజావుగా ఉండేలా సమీక్షించాలి
- మున్సిపాలిటీల రాబడిని రూ. 500 కోట్లకు పెంచినందుకు సిబ్బందికి ధన్యవాదాలు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**విజయవాడ బ్యూరో, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపు ను నిర్వహించారు.. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్‌లతో పాటు తాగునీరు, స్ట్రీట్ లైట్‌లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు. గతేడాది కంటే ఈసంవత్సరం పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినం దుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలి యజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు మిగతా 2లో



### మనిషి ఆరోగ్యం, నేల సారవంతం కోసం..

# ప్రకృతి వ్యవసాయం

### రైతులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉండవు

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**ఉంగుటూరు మేజర్ న్యూస్ :** మనిషి ఆరోగ్యం, నేల సారవంతం కోసం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం ఆయన ఉంగుటూరు మండలం, ఇందుపల్లి గ్రామంలోని గ్రామ సచివాలయం వద్ద ప్రకృతి వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించే రైతులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉండవని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. మిగతా 7లో...

### స్వర్ణాంధ్ర @2047 లక్ష్యాల సాధనలో..

# భాగస్వాములుకండి





- పది సూత్రాల దార్శనికతకు అనుగుణంగా కార్యాచరణ ముఖ్యం
- పేదరిక నిర్మూలన కార్యక్రమాల అమల్లో అధికారులదే కీలక పాత్ర
- జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలన కార్యక్రమాల అమల్లో అధికారులదే కీలక పాత్రని.. రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంటులోని 10 మార్గదర్శక సూత్రాలను సాధించడంలో అధికారులు భాగస్వామ్యులు కావాలని జిల్లా ప్రత్యేక అధికారిణి జి.జయలక్ష్మి అన్నారు. స్వర్ణాంధ్ర- 2047 ప్రణాళిక, అమలుపై విజన్ డాక్యుమెంటులోని 10 మార్గదర్శక సూత్రాలపై గురువారం జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, డీఎల్‌పీవోలు, వార్డు సచివాలయ అధికారులకు అవగాహన కల్పించేందుకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యశాలకు జిల్లా ప్రత్యేక అధికారిణి జి.జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో అధికారులు కీలక పాత్ర పోషిస్తూ నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్ అమలులో అధికారులు నాయకత్వ భాధ్యతలతో రథ సారథులు కావాలన్నారు. 2

### పేదలను ఇబ్బంది పెట్టకుండా..

# మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి





(మొదటిపేజీ తరువాయి)

నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పనకు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్, మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014-19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకురాగలిగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు. 2014-19 సంవత్సరాల్లో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా నేనే పని చేశానని ఆ సమయంలో రూపాయి కూడా మున్సిపాలీటీల్లో పన్నులు పెంచలేదన్నారు.. లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచామన్నారు, దానివల్ల 700 కోట్ల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి లభించిందన్నారు.. నెల్లూరు మున్సిపాలిటీలో అప్పటిలో రూ. 1,500 కోట్ల వరకు ఎస్సీ ఎస్టీ నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు.. నేను ఇప్పటికి కూడా నెల్లూరు మున్సిపల్ పన్నుల ఆదాయం ఎంత పెరిగింది, ఎంత వసూలు చేసారు అనేది కూడా సమీక్షిస్తానన్నారు. 50% స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50% యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్ కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్ళినప్పుడు కూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2 లోపు తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు.. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు.. వేసవి కాలంలో మహిళలు తాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్ గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇది డిపార్ట్మెంట్ మీటింగ్ కాదని కార్యాచరణ ప్రకారం మనం సంవత్సరకాలంలో ఏం చేయబోతున్నామో నిర్ధేశించుకుని తెలుసుకోవాలన్నారు. నగరాలలో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం మన వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బందికి అభినందనీయమన్నారు.. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు.. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవటం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు.. దేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలోనే వచ్చే రాబడిన మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మన మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, రోడ్లు, పార్కులు, స్ట్రీట్ లైట్స్ ప్రయారిటీ ప్రకారం మున్సిపల్ నిధులు ఖర్చు చేసేలా ప్రణాళికా బద్ధంగా చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు ఒక డ్రైవ్ చేపట్టి రూ. 500 కోట్లు అదనపు ఆదాయం వచ్చేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన ధ్యేయంగా పనిచేయాలన్నారు. వర్క్ షాపులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్, మెప్మా ఎండీ తేజ్ భరత్, టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ మరియన్న, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు ఈ వర్క్ షాపులో పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర@2047 లక్ష్యాల సాధనలో భాగస్వాములుకండి




(మొదటిపేజీ తరువాయి)

స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో నిర్ధేశించుకున్న లక్ష్యాల మేరకు ముందుకుసాగాలన్నారు. వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో సరికొత్త నూతన అవిష్కరణలతో రోల్ మోడల్గా నిలుస్తున్న వారిని ఆదర్శంగా తీసుకుని ప్రోత్సహించాలన్నారు. బలహీన వర్గాల జనాభాకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. సమాజంలో జీరో పావర్టీని సాధించడానికి అధికారుల అంకితభావం అవసరమన్నారు. ప్రజలలో దాన స్ఫూర్తిని వినియోగించుకుని ప్రభుత్వం, ప్రైవేట్, పబ్లిక్, పీపుల్స్ భాగస్వామ్యంతో పి4 విధానానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో పేదరికాన్ని నిర్మూలించాలన్న లక్ష్యాన్ని విజయవంతం చేసేందుకు గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో ప్రజలను కీలక భాగస్వామ్యులను చేసేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. ఆర్థికంగా సంపన్న కుటుంబాలు (మార్గదర్శి).. నిస్సహాయ (బంగారు కుటుంబం) కుటుంబాలను దత్తత తీసుకుని వారి సమగ్రాభివృద్ధికి దోహదం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారిణి జయలక్ష్మి అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర విజన్ -2047 రూపొందించి అమలును చేపట్టిందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా మండలస్థాయిలోను వర్క్ షాపుల ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రతి ఏడాది 15 శాతం వృద్ధి రేటుతో అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికను రూపొందించుకున్నామన్నారు. ఆర్థిక గణాంకాల ప్రకారం మన జిల్లా రాష్ట్రంలోనే సర్వీస్ సెక్టార్లో రెండవ స్థానం, పారిశ్రామిక వృద్ధిలో 5వ స్థానం, వ్యవసాయ రంగంలో 23వ స్థానంలో ఉన్నాయన్నారు. అధికారులు అన్ని రంగాల్లోనూ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేలా కృషిచేయాలన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ 2047 సాకారానికి 10 సూత్రాల్కైన 1. పేదరికం లేని సమాజం, 2. ఉద్యోగ, ఉపాధి కల్పన, 3. నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, 4. నీటి భద్రత, 5. ఫార్మర్ అగ్రిటెక్, 6. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, 7. ఇంధన వనరుల సమర్థ వినియోగం, 8. నాణ్యమైన ఉత్పత్తులు, 9. స్వచ్ఛాంధ్ర, 10. డీప్ టెక్. పలు అంశాలపైన, 2047 నాటికి ఆర్థికాభివృద్ధిలో ప్రపంచ పటంలో మన దేశం, మన రాష్ట్రం అగ్రభాగాన నిలవాలని రాష్ట్రంలోనే ఎన్టిఆర్ జిల్లా ప్రథమ స్థానం సాధించే లక్ష్యంతో అధికారులు అడుగులు ముందుకు వేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను చేరుకునే విధంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ జనరల్ మహమ్మద్ తక్వీయుద్దీన్, ఆర్థికవేత్త, ప్రొఫెసర్ ఎం.ప్రసాద్‌రావు అవగాహన కల్పించారు.








# సమస్యలు తలెత్తకుండా రీ సర్వే : జిల్లా కలెక్టర్





పెదపారుపూడి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ : ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రీ సర్వే ప్రక్రియను సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఆయన పెదపారుపూడి మండలం పాములపాడు గ్రామంలోని గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయ భవనంలో రీ సర్వేకు సంబంధించిన రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పరిధిలో ఇప్పటివరకు పూర్తి చేసిన రీ సర్వే ప్రక్రియ, తలెత్తిన సమస్యలపై ఆరా తీశారు. ఈ ప్రాంతంలో ఆక్వా సాగు అధికమని, వ్యక్తిగతంగా కాకుండా ఒకే చేపల చెరువు కింద ఎక్కువ మంది రైతులకు చెందిన భూములు ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో వాటి సరిహద్దులు, అదేవిధంగా సబ్ డివిజన్ చేసే క్రమంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఉమ్మడి భూముల విషయంలో సరిహద్దులు తేలిన వాటికి సబ్ డివిజన్ చేసి ఎల్ పీ ఎం (ల్యాండ్ పార్సెల్ మ్యాప్) సంఖ్య కేటాయింపు జరగాలని సూచించారు. ఉమ్మడి భూములకు జాయింట్ ఎల్ పి ఎం కేటాయించడం ద్వారా భవిష్యత్తులో ఆయా రైతులకు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఈ విషయంలో సమస్యను పరిష్కరించడానికి రైతులు సహకరించాలని కోరారు. రీ సర్వేకు ముందు ఆయా భూముల రైతులకు తప్పనిసరిగా తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ ఆర్. శ్రీదేవి, మండల తహసిల్దారు వై. రంగారావు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దారు సుందర రావు, గ్రామ సర్పంచి వి.స్వాతి, నీటి సంఘం అధ్యక్షుడు జి. శ్రీనివాసరావు, మండల, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాలువల మరమ్మతులు సకాలంలో పూర్తి చేయండి

## ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** సాగునీటి కాలువలు, మురుగు కాలువలు మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సంబంధిత అధికారులకు సూచించారు. పామర్రు లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మేజర్ డ్రైన్లు, కాలువల అభివృద్ధి పనులు త్వరితగతిన నాణ్యతాపరంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గానికి మంజూరైన నిధులలో ఇప్పటికే చాలా వరకు పనులు ప్రారంభించామని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి నూరు శాతం పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. కాలువలలో పూడిక తీత, మరమ్మతులు, గుర్రపు డెక్క, తూటుకాడ తొలగింపు వంటి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని వాటిని పూర్తి చేసేలా చూడాలని కోరారు. నీటి సంఘాల చైర్మన్లు సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పనులు నాణ్యతతో ఉండేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు వెంకటేశ్వరరావు, నాదెళ్ల సుబ్రహ్మణ్యం, నీటిపారుదల శాఖ గుడి వాడ డిఇఇ భరత్, బందరు సబ్ డివిజన్ డిఇఇ వీరాంజనేయులు, డ్రైనేజీ డిఇఇ నాయక్, నియోజకవర్గం పరిధిలోని నీటిపారుదల, డ్రైనేజ్ శాఖల జెఇలు పాల్గొన్నారు.

## తిరుపతి-మచిలీపట్నం ప్రత్యేక రైళ్ళు గుడ్లవల్లేరులో ఆపాలి

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వేసవి రద్దీ దృష్ట్యా ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రకటించిన తిరుపతి -మచిలీపట్నం మధ్య నడపనున్న ప్రత్యేక రైళ్ళకు గుడ్లవల్లేరులో స్టాప్ ఏర్పాటు చేయాలని గుడ్లవల్లేరు ప్రాంతవాసులు, ప్రయాణీకులు కోరుతున్నారు. 07121 ప్రత్యేక రైలు ఈ నెల 13వ తేదీ నుంచి మే 25 వరకు తిరుపతిలో రాత్రి 10.20కి బయలుదేరి అర్ధరాత్రి 4.30కి విజయవాడ, 7.20కి మచిలీపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 14వ తేదీ నుంచి మే 26 వరకు ఇదే రైలు 07122 మచిలీపట్నంలో సాయంత్రం 5.40కి బయలుదేరి తెల్లవారుజాము 3.20కి తిరుపతి చేరుతుంది. ఈ రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుడివాడ, పెడన స్టేషన్లలో ఆగుతుందని రైల్వే అధికారులు ప్రకటించారు. కానీ ప్రముఖ విద్యా కేంద్రంగా విలసిల్లుతున్న మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో తిరుపతి-మచిలీపట్నం రైలుకు స్టాప్ ఏర్పాటు చేయకపోవడంతో గుడ్లవల్లేరు పరిసర ప్రాంతాల నుండి 20 నుండి 30 కిలోమీటర్లు ప్రయాణించి గుడివాడ, పెడన స్టేషన్లకు చేరుకుని ప్రత్యేక రైళ్ళలో తిరుపతికి ప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి తిరుపతి ప్రత్యేక రైళ్ళను గుడ్లవల్లేరులో కూడా ఆపుటకు విజయవాడ రైల్వే అధికారులు చర్యలు చేపట్టాలని గుడ్లవల్లేరు ప్రాంతవాసులు విన్నవిస్తున్నారు.



# రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : యార్లగడ్డ

**గన్నవరం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గం లోని రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం రామవరపాడు గ్రామంలోని సిండికేట్ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు డ్రైనేజీలను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భం గా సిండికేట్ బ్యాంక్ కాలనీ రామాలయం వీధి ఎన్టీఆర్ పార్కు రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటిం చిన ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. సిండికేట్ బ్యాంక్ కాలనీ చివర ప్రాంతాల్లో వీధిలైట్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు యార్లగడ్డకు విన్నవించగా వెంటనే స్పందిం చిన ఆయన తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికా రులతో సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. గ్రామాల్లోని అధ్వాన్న రహదారులను పునర్నిర్మిస్తున్నామని, డ్రైనేజీలు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రామరపాడు నిర్మాణూరు గ్రామాల్లో ఏలూరు కాలవ పై వంతెన నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వాన్ని ప్రతిపాదనలు పంపించానని ఈ సమస్యపై రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తావించిన సంగతి యార్లగడ్డ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వడ్రాణం హరిబాబు, టిడిపి నాయకులు కొల్ల ఆనంద్ కుమార్, గ్రామ సర్పంచ్ నబిగానికొండ, పట్టపు చంటి, ఉపసర్పంచ్ నాగరాజు, బొమ్మసాని అరుణ, రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి శిశువుకి తల్లిపాలు మంచి పోషకాహారం

**పెదన మేజర్ న్యూస్ :** ప్రతి శిశువుకు తల్లిపాలు తప్పనిసరి అని ఆ పాలల్లో వెలకట్టలేని పోషకాలు ఉన్నాయని ఆకులమన్నాడు సర్పంచ్ ఎం.డి.రఫీ అన్నారు. ఈ మేరకు ఆకులమన్నాడు గ్రామపంచాయతీ పరిధిలో గల అంగన్వాడి సెంటర్‌లో 7 వ పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పౌష్టికాహారం గురించి గర్భవతులు, బాలింతలు,7 నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు అవగాహన చేసుకోవాలని చెబుతూ, రక్తహీనత రాకుండా ఆకుకూరలు తీసుకోవాలని 6 నెలల వరకు పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించడం జరిగిందన్నారు. అనంతరం పౌష్టికాహార ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కోళ్ల లక్ష్మణరావు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఉషశ్రీ, మెడికల్ సిబ్బంది, అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆశ్రయ్ విశ్రాంతి కేంద్రాల నెట్‌వర్క్‌ను విస్తరించనున్న అమెజాన్ ఇండియా

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ సంవత్సరాంతానికి తమ ఆశ్రయ్ కేంద్రాల నెట్‌వర్క్‌ను 100కు విస్తరించేందుకు తగిన ప్రణాళికలను అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రంగాల్లోని డెలివరీ అసోసియేట్‌లకు ఎయిర్ కండిషన్డ్ సీటింగ్, శుభ్రమైన తాగునీరు, ఎలక్ట్రోలైట్‌లు, మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, వాష్‌రూమ్‌లు, ప్రథమ చికిత్స కిట్‌లు, రిఫ్రెష్‌మెంట్ సౌకర్యాలను అందించే ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలుగా ఆశ్రయ్ కేంద్రాలుంటాయి. ఆశ్రయ్ కేంద్రాలు వారంలో 7 రోజులు, ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తాయి. ఏ సమయంలోనైనా 15 మంది వరకు ఇక్కడ విశ్రాంతి తీసుకునే సామర్థ్యంతో సౌకర్యవంతమైన పార్కింగ్ స్థలాలను కూడా అందిస్తాయి.

## పన్ను చెల్లింపులకు మరో అద్భుతమైన అవకాశం

### 50% వడ్డీ మాఫీకి గడువు పెంచిన ప్రభుత్వం

**విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ జి.సృజన**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపులపై 50 % వడ్డీ మాఫీ కి ప్రభుత్వం గడువు పెంచిందని ఏప్రిల్ 30, 2025 వరకు 50 శాతం వడ్డీ మాఫీతో ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను చెల్లించేందుకు ప్రభుత్వం మరో అద్భుతమైన అవకాశం కల్పించిందన్నారు విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ జి సృజన. పన్ను బకాయల వడ్డీ పై 50% రాయితీ పొందేందుకు ఏప్రిల్ 30, 2025 చివరి తేదీ అని గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిప్యూటీ కమిషన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు అన్నియును ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, నగర పరిధిలోని 286 సచివాలయాల్లోనూ, ప్రతి సచివాలయంలో పన్ను చెల్లింపులకు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి పన్ను ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఉన్నవాళ్లందరూ వడ్డీ పై 50% రాయితీని పొందవచ్చు అని తెలిపారు. వడ్డీ పై 50 శాతం రాయితీ మాత్రమే కాకుండా 2025-2026 సంవత్సరమునకు ముందస్తు పన్ను చెల్లింపులపై ఐదు శాతం రాయితీ కూడా ఉందని, ప్రజలు ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకొని సత్వరమే పన్ను చెల్లింపులు చేసి నగరాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తీర గ్రామాలకు తాగునీరు



**కోడూరు మేజర్ న్యూస్:** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో తీర గ్రామాలకు తాగునీరు అందించారు. గురువారం కోడూరు మండలం చింతకోళ్ళ, బసవవానిపాలెం గ్రామాలకు మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు సరఫరా చేశారు. వేసవి నేపథ్యంలో తీరప్రాంత గ్రామాల ప్రజలు ఎదుర్కొనే తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత తాగునీరు సరఫరా చేశారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

# మహిళల చిన్నారుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత వహించండి





### నెలవారి నేర సమీక్ష సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బాధితులకు సత్వర న్యాయమందించే దిశగా ప్రణాళికల రూపొందించాలని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, నేర సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. అందులో భాగంగా స్నేహపూర్వక పోలీసింగ్ ప్రజలకు అందిస్తూ, మహిళలు, చిన్నారుల భద్రతపై దృష్టి సారించాలని, అదేవిధంగా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. నేరం జరిగిన తర్వాత దర్యాప్తు చేసే కన్నా, నేరం జరగకుండా ఉండటానికి ముందస్తు చర్యలు చేపట్టి ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవించేలా చూడాలని తెలిపారు. మహిళల, పిల్లల సంబంధిత నేరాల విషయంలో పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ చేయాలని త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. అదేవిధంగా స్కూల్లు, కాలేజీల్లో అవేర్నెస్ క్యాంపులు కండక్ట్ చేయాలని, పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి కేసులకు సంబంధించి ఫార్వర్డ్ లింక్, బ్యాక్ వార్డ్ లింకు కనుగొని ముద్దాయిలను అరెస్ట్ చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ఎన్ డి పి ఎస్ కేసులలో విచారణ వేగవంతం చేయడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారులు అందరూ తమ తమ పరిధిలో కమ్యూనల్, పొలిటికల్ సెన్సిటివ్ ఉన్న గ్రామాలను సందర్శించి అక్కడ ఎటువంటి శాంతి భద్రతల సమస్య ఎదురుకాకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తరచూ నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అలాంటి ప్రాంతాలలో పోలీసు అధికారులు విసిబుల్ పోలీసింగ్ ను పెంచి ముందస్తుగానే నేరాలను నియంత్రించాలి. మరి ముఖ్యంగా ప్రతి పోలీసు అధికారి తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలను సందర్శించి పల్లెనిద్ర కార్యక్రమాలను చేపట్టి, అక్కడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని శాంతి భద్రతలను పరిరక్షించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలను సామరస్యంగా విని చట్టపరిధిలో న్యాయం అందించే దిశగా కృషి చేస్తూ ప్రజలకు పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో లాస్ట్ ప్రాపర్టీ కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాపర్టీ అఫెన్స్ కేసులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు రివార్డులను అందజేసి అభినందించారు. కృష్ణాజిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, పోలీస్ స్టేషన్ను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, హార్డ్ వర్క్, స్మార్ట్ వర్క్ చేయాలని, ప్రతిరోజు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి కేసులు పురోగతికి పాటుపడాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో నిర్వర్తించే ప్రతి రికార్డ్ను సక్రమంగా నిర్వర్తించాలని ఎప్పటికప్పుడు రికార్డ్స్ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. మరి ముఖ్యంగా మహిళల, చిన్నారుల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ వారి యొక్క వివరాలను తెలుసుకోవాలని సూచించారు.



## బంగారు కుటుంబానికి సీఎం విచ్చేయడం హర్షనీయం

### ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్లో గురువారం ఈనెల 5వ తేదీ శనివారం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబం కొండ్రు వెంకటేశ్వరరావు, వెంకట్రావమ్మ దంపతుల స్వగృహానికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయడం గర్వించదగిన విషయమని తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబం కొండ్రు వెంకటేశ్వరరావు, వెంకట్రావమ్మ దంపతులు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎంతటి అవకాశాన్ని తమ కుటుంబానికి కలుగజేసినందుకు శాలువాతో సత్కరించి వారి కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు పేద ప్రజల పక్షపాతి అని రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ప్రపంచం గర్వించదగిన నేతలలో నారా చంద్రబాబునాయుడు ఎవరు కనీవినీ ఊహించని రీతిలో కొండ్రు వెంకటేశ్వరరావు వెంకట్రావమ్మ దంపతుల స్వగృహానికి విచ్చేయడం సంబరమాశ్చర్యాలకు గురిచేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు




**కంచికచర్ల ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ :** స్థానిక రైతు సేవా కేంద్రం లో గురువారం రైతు సాధికారిక సంస్థ వారు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెలుగు ఏపీఎం బి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఖరీఫ్ లో 2025 సంవత్సరంలో రైతులు చేపట్టవలసిన విధివిధానాల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల భూమిలో భూసారం తగ్గుతుందని సూచించారు. ఆ ప్రభావం మనుషులపై పడి అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. అదే ప్రకృతి వ్యవసాయం చేస్తే రైతు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే అవకాశాలు, మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ మాస్టర్ ట్రైనర్ బెంజిమెన్, ఎన్. ఎఫ్. ఏ అంజిరెడ్డి, ఎస్ పి ఎం యులో విజయ కుమారి,వివో ఏ లు, ఓబీలు, వెలుగు సీసీలు, విహెచ్ ఏవోలు, ఐసిఆర్పి, మహిళలు రైతులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** హనుమంతపురం గ్రామంలో గురువారం జరిగిన వైయస్సార్సీపీ నాయకుడు ఇంటూరి నాగేశ్వరరావు కుమారుని వివాహ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులు సతీష్ – సరిత లను ఎమ్మెల్యే ఆశీర్వదించి నాగేశ్వరరావు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ సాయి నూతన వస్త్రవేడుకలలో ఎమ్మెల్యే



**పామర్రు ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** ఘంటసాల మండలం దేవరకోట గ్రామంలో గురువారం జరిగిన కొసరాజు ప్రకాష్ కుమారుడు రేవంత్ సాయి నూతన పంచెలు వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రకాష్ దంపతులకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామలింగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు చంద్రన్న స్వయం ఉపాధి పథకం ఇంటర్వ్యూలు



**నందిగామ, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** చంద్రన్న స్వయం ఉపాధి పథకం బి.సి., ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్లకు స్వయం ఉపాధి సోపానం 2024-25నకు ధర ఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం నందిగామ పట్టణ పరిధిలో గల "బాబు జగ్జీవన్ రామ్ సమావేశ మందిరం"లో ఉదయం 9లకు ఇంటర్వ్యూ జరుగుతున్నట్లు కమిషనర్ రమణబాబు తెలిపారు. కావున ఎవరైతే లబ్ధిదారులు కార్పొరేషన్లోన్లకు దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు ఇంట ర్వ్యూలకు తమ యొక్క అన్ని ఒరిజినల్ పత్రాలతో సహ హాజరు కావలసినదిగా కోరారు. కావున నందిగామ పట్టణ అర్జీదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కమిషనర్ తెలియజేశారు.

## క్రీస్తు సువార్త సభలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా




పామర్రు ఏప్రిల్ 10 మేజర్ న్యూస్: పామర్రు మండల పరిధిలోని వేరువేరు గ్రామాల్లో జరిగిన క్రీస్తు సువార్త సభలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. పామర్రులోని నల్లగుంట (గురుకుల పాఠశాల రోడ్) లో జరిగిన క్రీస్తు సువార్త సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సన్మానించారు. అనంతరం మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలో జరిగిన క్రీస్తు సువార్త సభలో కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు, క్రైస్తవ సోదరీమణులు ఎమ్మెల్యే కుమార్ రాజాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయలక్ష్మి సొసైటీలో పూర్తయిన కంప్యూటరీకరణ



**పెడన మేజర్ న్యూస్ :** పట్టణంలో గల జయలక్ష్మి పి.ఎ.సి.ఎస్.లో కంప్యూటరీ కరణ పూర్తి పూర్తయిందని, ఈ నేపథ్యంలో వినియోగదారులు సేవలను వినియోగించుకోవచ్చని జిల్లాసహకార శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం జయలక్ష్మి బ్యాంకులో కంప్యూటరీ కరణ ను పర్యవేక్షించినారు. అనంతరం సీఈఓ ఎమ్ రవికుమార్ తో మాట్లాడుతూ రైతులకు అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు.



## నూతన వివాహ వేడుకల్లో వైఎస్ఆర్ సీపీ నాయకులు

**పమిడిముక్కల ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** హనుమంతపురం(గడ్డిపాడు) గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ ఇంటూరి నాగేశ్వరరావు కుమారుడు ఇంటూరి సతీష్ - సరిత ల వివాహ వేడుకలకు ఆ పార్టీ మండల కన్వీనర్ యలమంచిలి గణేష్, పలువురు పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొడమంచిలి మహేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు మీర్జా దియానత్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, ఆగినపర్రు గ్రామ సర్పంచ్ కోట మని రాజు, వైసీపీ నాయకులు పాతూరి చంద్రపాల్, అక్కినేని సతీష్, గొరికపూడి బుజ్జి, కొక్కిలిగడ్డ ఆనంద్, యార్లగడ్డ శివ, కంబపు లక్ష్మయ్య, మొర్లంపూడి గంగరాజు పెనుమాక బోసు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అయ్యప్ప భక్తుల బాసట



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** విజయ్ స్వామి కుటుంబానికి అయ్యప్ప భక్తులు అండగా నిలిచారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు వుప్పాల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు యార్లగడ్డ శివయ్య, రావులపల్లి పండు గురుస్వాములు వారి అయ్యప్పపీఠాల పరిధిలోని శిష్యులందరూ కలిపి లక్ష రూపాయలు సమీకరించి విజయ్ స్వామి కుమార్తె పేరున డిపాజిట్ చేశారు. సదరు ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్ను మృతుని భార్యకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మత్తి నాగేంద్రం, కస్తూరి వెంకట కోటేశ్వరరావు, బడే శివరామకృష్ణ, లంక ప్రసాద్, బళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## రావెళ్ల కృష్ణసేవాసమితి సేవలు




**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** రావెళ్ల కృష్ణసేవాసమితి నిర్వాహకులు రావెళ్ల ఉదయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా సేవాసమితి యువత గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లపల్లి బస్టాండ్ సెంటర్, లక్ష్మీపురం ప్రధాన సెంటర్లలో 500 లీటర్ల మజ్జిగను ప్రజలకు పంపిణీ చేశారు. స్థానిక సేయోను వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధులకు అన్నదానం చేశారు.

# త్రిపుర సుందరి ఫౌండేషన్ ఇండియా సేవలు మరువలేనివి

## వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కే.రాంజీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని ఆరోగ్యకరమైన జీవన విధానాలు వ్యాయామం, యోగ వీటికి ఎంతో దోహదపడతాయని కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ కూన రాంజీ అన్నారు. త్రిపుర సుందరి ఫౌండేషన్ ఇండియా ధార్మిక సంస్థ స్థాపించి 25 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా స్థానిక పరాస్ పేట త్రిపుర సుందరి ఫౌండేషన్ కార్యాలయములో గురువారం ఉచిత మధుమేహ చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ. అశ్విని కుమార్‌చే రూపొందించబడిన గర్భిణీ స్త్రీలలో మధుమేహం అనే పుస్తకాన్ని ఆవిష్కరించి ఉచితంగా పంపిణీ చేసారు. ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ డాక్టర్ రాంజీ మాట్లాడుతూ డాక్టర్ ఏ.అశ్విని కుమార్ గర్భిణీ స్త్రీలలో మధుమేహం గురించి అవగాహన కల్పించేందుకు వారికి ఉపయోగపడే విధంగా పుస్తకాన్ని రూపొందించి పంపిణీ చేయడం అభినందనీయమ న్నారు.త్రిపుర సుందరి ఫౌండేషన్ ఇండియా ధార్మిక సంస్థ గత 25 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఉచిత వైద్య సదుపాయం అందించడం, మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, విద్యార్థులకు టైప్, షార్ట్ హ్యాండ్, కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ఎంతో అండగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్య క్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు.త్రిపుర సుందరి ఫౌండేషన్ సంస్థను స్థాపించిన కోట సుందర రామ శర్మ ప్రజా హృదయాల్లో నిలిచిపోతారని టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు9వ వార్డు మాజీ కౌన్సిలర్, జనసేన నాయకులు కొట్టే వెంకటరావు ఫౌండేషన్ లో పనిచేస్తున్న డాక్టర్లను, ఉద్యోగులను అభినందించి సత్కరించారు.డాక్టర్ ఏ. అశ్విని కుమార్ ఉచిత మధుమేహ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. రవిచంద్ర, డాక్టర్ టి. పవన్ కుమార్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సాయి ప్రసాద్,త్రిపుర సుందరి ఫౌండేషన్ కార్యదర్శి ప్రముఖ న్యాయవాది, వింజమూరి శివరాం, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హయాంలోనే విద్యార్థులకు అన్ని వసతులు





**పెడన మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం హయాంలోనే విద్యార్థులకు అన్ని రకాల వసతులు సౌకర్యాలు కలుగ చేయటంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృఢ సంకల్పంతో ఉన్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణము, ఆధునీ కీకరణ చేయు పనులకు శంఖుస్థాపన కార్యక్రమంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతికొద్ది రోజుల్లోనే డిగ్రీ కళాశాలకు 5 కోట్ల నిధులు ఇవ్వడం జరిగింది అదేవిధంగా పెడన నియోజకవర్గంలో ఎన్. ఆర్. జి.ఎస్.22 కోట్ల నిధులతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, గ్రామాల అభివృద్ధి చేయడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గంలో సగంలో ఆగిపోయిన స్కూల్స్ అన్నిటికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిధులు కేటాయించారని తెలియజేశారు. అదేవి ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్.ఎన్. బి.నిధుల ద్వారా పెడన నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు 9 కోట్ల 20 లక్షలు రూపాలను విడుదల చేసింది అని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 27వ వార్షికోత్సవ కార్య క్రమంలో పాల్గొని ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణం-కృష్ణానదిపై ఎత్తిపోతల పథకాలకు శాశ్వత పరిష్కారం






**చందర్లపాడు, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** మండలంలోని కాసరబాద గ్రామం లో డా.కె.యల్.రావు ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేసిన నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల ఎత్తిపోతల పథకాల సమస్యలపై ఏర్పాటు చే సిన చర్చావేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ లాల్ బహ దూర్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ కృష్ణా నదికి ఇరువైపులా ఉన్న పెద్దకూరపాడు, మంగళగిరి, నందిగామ, జగ్గయ్యపేట ని యోజకవర్గాలలో ఉన్న సాగునీటి ఎత్తిపోతల పథకాలకు నీరులేక రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం వైకుంఠపురం-దాములూరు బ్యారేజీ నిర్మాణము మాత్రమేనని ఉద్ఘాటించారు. దీనికి తోడు 17వేల ఎకరాలకు నీరు అందించనున్న వేదాద్రి- కంచెల ఎత్తిపోతల పథ కంతో పాటు ఉస్తేపల్లి నుండి ఏటూరు వరకు కృష్ణానదిలో సప్లై ఛానల్ త్రవి నాలుగు నియోజకవర్గాల రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సాగునీటి సంఘాల అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ ఈ సమావేశంలో మాట్లాడుతూ ముత్యాల నుండి విజయవాడ వరకు టూరిజం అభివృద్ధి చేయవచ్చని అన్నారు. ఈసమావేశంలో నీటి సంఘాల అధ్యక్షులు అందరు వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకంనకు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకంనకు గల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి నిధుల సాధించటంలో సఫలీకృతమైన ప్రభుత్వ విప్ నందిగామ శాసనస భ్యులు తంగిరాల సౌమ్యకి ధన్యవాదాలు తెలిపారు.ప్రకాశం బ్యారేజి ఎగువన,పులిచింతల ప్రాజెక్టు దిగువ ఉన్న నందిగామ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల క్రింద సాగులో ఉన్న సుమారు 50 వేల ఎకరాలను రక్షించడానికి తక్షణ చర్యల క్రింద పులిచింతల ప్రాజెక్టు నుండి నిత్యం 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని, నియోజకవర్గంలోని కొన్ని ఎత్తిపోతల పథకాలు పాక్షికంగా పనిచేస్తున్నాయని మరికొన్ని పూర్తిగా మరుగున పడ్డాయని వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు అందించాలని సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథులు ప్రభుత్వాన్ని కోరారు.చందర్లపాడు మండలం ఉస్తేపల్లి వద్ద నుండి ఏటూరు వరకు కృష్ణానదిలో సప్లయి చానల్ ఏర్పాటు చేయటం శాశ్వత పరిష్కారం క్రింద దాములూరు వైకుంఠం బ్రిడ్జి నిర్మాణం చేయటం వంటి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.ఈసమావేశంలో రైతు సంఘ నాయకులు రావూరి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి ఎత్తిపోతల పథకాలను నిర్మించి రైతు సంఘాలకు అప్పగిస్తూ ఉండటం శు భపరిణామం. అయితే దీనిని రాజకీయాలకు అతీతంగా రైతుల క్రమశిక్షణతో ఎత్తిపోతల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీ ఐడీసీ ఈ ఈ రత్నరాజు, రిటైర్డ్ డి ఈ జగదీష్,రిటైర్డ్ ఎస్ సి అట్లూరి వెంకటేశ్వరరావు, చందర్లపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల సుధాకర్ జనసేన మండల అధ్యక్షుడు వడ్డెల్లి సుధాకర్,కాసర బాధ డాక్టర్ కే ఎల్ రావు ఎత్తిపోతల పథకం అధ్యక్షులు వాసిరెడ్డి సాంబశివరావు వివిధ ఎత్తిపోతల పథకాల అధ్యక్షులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## చంద్రాల పంచాయతీలో తడి, పొడి చెత్తల సేకరణ



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు మండలంలోని చంద్రాల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చాపరాల రాజేష్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణ లో భాగంగా ఇంటింటికీ వెళ్ళి తడిచెత్త, పొడి చెత్తలను విడివిడిగా సేకరిస్తున్నారు. అలాగే చంద్రాల, శివారు గ్రామం సింగలూరులో మంచినీటి పథకంవద్ద రోజు వారీ క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజేష్ ఇంటింటికీ వెళ్ళి తడి, పొడి చెత్తల నిర్వహణ చేస్తూ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, తడి, పొడి చెత్తలతో కంపోస్టు ఎరువును తయారు చేయడం జరుగుతుందంటూ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అవగాహన కలుగచేస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రాలు జీవనాడి లాంటివి... గోపు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలు గర్భిణీలకు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు జీవనాడి లాంటిదని, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. గురువారం పెద కానూరు అం గన్వాడీ సెంటర్‌లో గోపు అధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వ హించారు. సత్యనారాయణ మాట్లాడుతూ గర్భవతులు మొదటి 1000 రోజు ల సంరక్షణపై శ్రద్ధ వహించడం అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని, లబ్ధిదారుల స్వయంగా కేంద్రంలో వారి పేర్లు నమోదు చేసుకునే విధానం ప్రచారం చేయుట, సీఎంఏఎం కార్యక్రమం ద్వారా పిల్లల్లో పౌష్టిక ఆహార లోపాన్ని నివారించడం, పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించటానికి ఆరోగ్యకరమైన జీవన శైలి మొదలగు అంశాల గూర్చి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు గర్భవతులకు, పసిపిల్లలకు ఎంతో ఉపయుక్తంగా పనిచేస్తున్నాయన్నారు. జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్, పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు, సీడీపీఒ సూపర్వైజర్ లక్ష్మి, ఇజ్రాయేల్ పంచాయితీలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశ వర్కర్, చెక్కా ఏడుకొండలు,మోకా వెంకన్న, పీతా వాణి, గణపాబత్తుల సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు



నందిగామ, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: మండలం అంబర్పేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిజాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. ఆల ఈవో గెల్లి హరి గోపీనాథ్ బాబు, ఉత్సవ కమిటీ సభ్యుడు మంచాల మాధవరావులు సభ్యుల పర్యవేక్షణలోఉత్సవాల భాగంగా రెండవ రోజు గురువారం శ్రీ సత్యమ్మ అమ్మవారికి అష్టోత్తర సహ స్రనామ పూజలు ఖడ్గమాల మూలమంత్ర హోమాది క్రతువులు నిర్వహిం చారు. నందిగామ జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్‌లు శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు నందిగామ సుబ్బారావు శాస్త్రి ఎమ్మెల్యేలకు అమ్మవారి శాశ్వతం ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ప్రభల ఊరేగింపు, గ్రామ మహిళలు గ్రామ బోనాలు, సత్తెమ్మ తల్లికి సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## గుడ్లవల్లేరులో పి4 సర్వేపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వేపై గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ బాలాజీ గురువారం సాయంత్రం సమీక్ష జరి పారు. ఈ సందర్భంగా పి4 సర్వేపై అప్మాస్ టీమ్ థర్డ్ పార్టీగా చేస్తున్న పి4 రీసర్వే సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పి4 సర్వేలో వచ్చిన వివరాలను బట్టి ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టవలసిన నైపుణ్య కార్యక్రమాల గురించి జిల్లా, మండల స్థాయి అధికారులతో చర్చిం చారు. ఈ సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డీఏ పిడి, జిల్లా పౌర సంబంధాల అధికారి, అప్మాస్ బృందం, గుడివాడ ఆర్డీవో బాల సుబ్రమ ణ్యం, తహశీల్దార్ లోకరాజు, ఎంపిడిఓ విజయసారధి పాల్గొన్నారు.

# మనిషి ఆరోగ్యం, నేల సారవంతం కోసం ప్రకృతి వ్యవసాయం



### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**గన్నవరం (ఉంగుటూరు), ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** మనిషి ఆరోగ్యం, నేల సారవంతం కోసం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం ఆయన ఉంగుటూరు మండలం, ఇందుపల్లి గ్రామంలోని గ్రామ సచివాలయం వద్ద ప్రకృతి వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించే రైతులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉండవని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. రసాయనిక పద్ధతిలో చేపట్టే వ్యవసాయానికి అధిక పెట్టుబడి పెట్టడంతో పాటు భూసారాన్ని కోల్పోవడం, ఆహారం, నీటి కాలు ష్యంతో ప్రజలు రోగాల బారిన పడటం వంటి దుష్ప్రభావాలను ఎదురుకో వాల్సి వస్తుందన్నారు. ఇటీవల జిల్లాలో సంభవించిన బుడమేరు వరదలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపట్టిన పంటలు మొక్క వేరు వ్యవస్థ పటిష్టంగా ఉండటంతో ముంపును తట్టుకుని నిలబడ్డాయన్నారు. కానీ రసాయనిక ఎరువులను ఉపయోగించి పండించిన పంటలు ఆ సమయంలో పూర్తిగా దెబ్బతిన్నాయన్న నాటి సంఘటనలను ఆయన గుర్తు చేశారు. అనుభవం కోసం మొదట తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకోవాలని సూచిస్తూ, చేను గట్టును పెద్దదిగా చేసుకుని దానిపైన కూరగాయలు, పండ్లు పండించడం ద్వారా వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి కూరగాయలు అమ్మకం ద్వారా వచ్చే రాబడి భర్తీ చేస్తుందని, తద్వారా వ్యవసాయానికి సున్నా పెట్టుబడి అవుతుందన్నారు. నేలను సారవంతం చేసుకునేందుకు పొలంలో పచ్చిరొట్టగా నవధాన్యాలను చల్లుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను స్వయం సహాయక సంఘాల సభ్యులు షాపులను ఏర్పాటు చేసి విక్రయించుకుని లాభం పొందవచ్చని సూచించారు. అన్ని ధరల పెరుగుదలతో భవిష్యత్తులో రసాయనిక వ్యవసాయం భారం కానున్నదని చెబుతూ, ప్రకృతి వ్యవసాయం ఒక నిశ్శబ్ద విప్లవంతో రానున్న రోజుల్లో ప్రజల్లో కచ్చితంగా మార్పును తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముందు ఆయన గ్రామంలో పదేళ్లుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వివిధ రకాల పంటలు పండిస్తున్న అభ్యుదయ రైతు కోగంటి శ్రీరామ్ ప్రసాద్ ఇంటిని సందర్శించి ప్రకృతి వ్యవసాయం తీరును పరిశీలించారు. ఘనజీవామృతం, ద్రవజీవామృతం తయారీ విధానాన్ని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏపీ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, మండల తహసిల్దారు విమల కుమారి, గ్రామ సర్పంచ్ బండి వెంకటలక్ష్మి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీ లంకమ్మ తల్లి

### -ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమి నాడు వార్షిక జాతర - గ్రామంలో ఏ శుభకార్యం జరిగిన ముందుగా అమ్మవారికి మొక్కులు







**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమకు కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్ప వల్లిగా వీరాజుల్లుతున్న గ్రామ దేవత లంకమ్మ అమ్మవారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం శ్రీలంకమ్మ అమ్మవారు గ్రామ దేవతగా కొలువై ప్రజల రక్షణ బాధ్యతలను చేపట్టినట్టు చరిత్ర తెలియజేస్తుంది. దేవతల నిలయమైన దివిసీమలో ప్రధాన కేంద్రంలో కొలువైన శ్రీ లంకమ్మ అమ్మవారు కేవలం అవనిగడ్డ కే కాకుండా దివిసీమ దేవతగా పూజలు అందుకోవడం విశేషం. వందల ఏళ్ళ క్రితం కృష్ణా నదికి వరదలు వచ్చిన సమయంలో గుంటూరు జిల్లా ప్రాంతం నుండి ఒక రూపంలో కొట్టుకు వచ్చిన అమ్మవారు ఆగి తన చుట్టూ పుట్టను ఏర్పాటు చేసుకొని ఆవాసమై ఉంది. మొదట పుట్టగా భావించిన అవనిగడ్డ ప్రజానికం పుట్టనుండి దేదీప్యమైన కాంతులను వెదజల్లడం గమనించారు. అదే సమయంలో రజకులకు చెందిన ఒక వ్యక్తికి అమ్మవారు స్వప్నంలో కనిపించి నేను లంకమ్మను మీ ఊరుని కాపాడటానికి వచ్చాను. నన్ను మీ ఊరు తీసుకుని వెళ్లి పూజలు చేస్తే మీ గ్రామ సంరక్షణ చేపడతానని చెప్పినట్లు ఒక కథనం. స్వప్నం గావించిన రజకులు ఈ విషయమై గ్రామ పాలకులైన కాంద్రేంగుల జమీందారు దగ్గరకు వెళ్లి విషయాన్ని తెలియజేశారు. అంతట కాంద్రేంగుల జమీందార్ వేద పండితులను వెంటబెట్టుకొని భక్త జనులతో కూడి ఆ పుట్టను తొలగించి చూడగా అందులో దివ్య రూపంలో ఉన్న విగ్రహం బయటపడింది వెంటనే జమిందారు ఆ విగ్రహాన్ని తన దివాణంకు తీసుకొని వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ విధంగా పూజలు జరుగుతున్న సమయంలోనే అకస్మాత్తుగా ఊరిలో మసూచి వ్యాధి ప్రబలి ప్రజలు బాధపడుతున్న వేళ శ్రీలంకమ్మ అమ్మవారు జమీందారు వారికి స్వప్నంలో కనిపించి నాకు గుడి కట్టించి ఉత్సవాలు చేయండి. నేను ఊరిని కాపాడుతానని చెప్పగా అందుకు అంగీకరించిన జమీందారు జగన్నాథరావు పంతులు క్రీస్తు శకం 1763 లో వారి పొలంలో కొంత భాగాన్ని అమ్మవారికి సమర్పించగా అందులో వీరరాఘవయ్య మందిరం నిర్మాణం చేపట్టి అందులో అమ్మవారిని మంత్రసహితంగా ప్రతిష్ఠించినట్లు మన పూర్వీకులు తెలుపుతున్నారు. లంకమ్మ అమ్మవారి దేవాలయంలో రజకుల కుటుంబాలకు చెందిన వారే పూజారులుగా ఉండాలని అమ్మవారు సూచించడంతో నాటినుం డి నేటి వరకు రజకుల కుటుంబాల వారే పూజారులుగా ఉంటున్నారు. గ్రామదేవతలు 101 మంది ఉండగా చివరగా ఉన్నది లంకమ్మ అమ్మవారనేది ఒక కథనం అందుకే చిన్నదానినైనా నా పట్ల నా సోదరుడు పోతరాజు అత్యంత ప్రేమాభిమానాలు కల్పిస్తాడని వందమంది అక్కలు కూడా నాకు అండదండగా ఉంటారని లంకమ్మ అమ్మవారి చెప్పినట్లు కథనం ప్రచారంలో ఉన్నది. నా సోదరుడు పోతరాజు కాబట్టి పోతురాజు వంశస్థులు నా పుట్టింటి వారిగా నాకు పసుపు కుంకుమలు ఇస్తారని చెప్పినట్లు తెలుస్తుందిఅందుకే ఇప్పటికీ అమ్మవారి సంబరాలు ప్రారంభం అయ్యే చైత్రమాసంలో తొలి పూజ పోతురాజు వారి ఇంటికి వెళ్లి పసుపు కుంకుమలు అందుకోవడం ఆనవాయి తీగా వస్తుంది అమ్మవారి జాతర మహోత్సవం రంగ రంగ వైభవంగా చైత్ర పౌర్ణమి కి నిర్వహిస్తారు. అవనిగడ్డ ప్రజానికమే కాకుండా ఉమ్మడి కృష్ణ గుంటూరు ప్రకాశం జిల్లాలతో పాటు పలు జిల్లాలనుండి భక్తులు వచ్చి మొక్కు బడులు తీర్చుకుంటారు. గ్రామంలో ఎటువంటి శుభకార్యం జరిగిన ముందు గా అమ్మవారికి ఘటం బిందెలు సమర్పించడం ఆనవాయితీ, అంతేకాకుండా ప్రతి ఆదివారం వందలాది వాహనాలు అమ్మవారి ఆలయ ప్రదక్షిణ చేసి రక్ష ణగా ఉండమని అమ్మవారిని కోరుకుంటారు. కోరిన వారికి కొంగుబంగారమై నిలిచే లంకమ్మ అమ్మవారు దివిసీమకి మణిపూస అని చెప్పవచ్చు ఈ ఆలయాన్ని సుందరంగా నిర్మించి తరువాత ప్రతిష్ట కార్యక్రమాలు 1983లో అన్నపురెడ్డి సత్యనారాయణ సుఖవేణమ్మ దంపతులు నిర్వహించారు. చింతలపూడి రాఘవయ్య శిఖర ప్రతిష్ట చేశారు. అనంతరం భక్తులు ముఖ మండపాన్ని నిర్మించగా 1989లో అమ్మవారికి అవసరమైన ఆభరణాలు భక్తులు చేయించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి గడియలు పూర్తికాగానే గ్రామ పెద్దల సమక్షంలో అమ్మవారిని ఆలయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి బయటకు తీసుకొని వచ్చి ముందుగా పోతరాజు వారి ఇంటికి వెళ్లి పసుపు కుంకుమ చీర సారే అందుకొని గ్రామోత్సవానికి బయలుదేరడం ఆనవాయితీ పౌర్ణమి రోజున ఆలయానికి చేరుకున్న అనంతరం గుడి సంబరం ప్రారంభం కావడం భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

ఈ గ్రామోత్సవం సమయంలో ప్రతిరోజు సాయంత్రం అమ్మవారి ఆలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు అందులో భాగంగా గురువారం కూచిపూడి కళాక్షేత్రం ఈశ్వర్ మాస్టర్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన కర్రసాము నిర్వహిస్తున్నారు. లంకమ్మ అమ్మవారి భక్త బృందం నుంచి 12వ తేదీ శనివారం జాతర మహోత్సవం సందర్భంగా వచ్చే భక్తులకు మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి జాతర మహోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లు అన్ని కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు చెల్లించుకుని కానుకలను హుండీలో వేయాలని ఆయన కోరుతున్నారు.

మనిషి ఆరోగ్యం, నేల సారవంతం కోసం..

# ప్రకృతి వ్యవసాయం





(మొదటిపేజీ తరువాయి)

రసాయనిక పద్ధతిలో చేపట్టే వ్యవసాయానికి అధిక పెట్టుబడి పెట్టడంతో పాటు భూసారాన్ని కోల్పోవడం, ఆహారం, నీటి కాలుష్యంతో ప్రజలు రోగాల బారిన పడటం వంటి దుష్ప్రభావాలను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఇటీవల జిల్లాలో సంభవించిన బుడమేరు వరదలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపట్టిన పంటలు మొక్క వేరు వ్యవస్థ పటిష్టంగా ఉండటంతో ముంపును తట్టుకుని నిలబడ్డాయన్నారు. కానీ రసాయనిక ఎరువులను ఉపయోగించి పండించిన పంటలు ఆ సమయంలో పూర్తిగా దెబ్బతిన్నాయన్న నాటి సంఘటనలను ఆయన గుర్తు చేశారు. అనుభవం కోసం మొదట తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకోవాలని సూచిస్తూ, చేను గట్టును పెద్దదిగా చేసుకుని దానిపైన కూరగాయలు, పండ్లు పండిం చడం ద్వారా వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి కూరగాయలు అమ్మకం ద్వారా వచ్చే రాబడి భర్తీ చేస్తుందని, తద్వారా వ్యవసా యానికి సున్నా పెట్టుబడి అవుతుందన్నారు. నేలను సారవంతం చేసుకునేందుకు పొలంలో పచ్చిరొట్టగా నవధాన్యాలను చల్లుకో వాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రకృతి వ్యవసా యం ద్వారా పండించిన పంటలను స్వయం సహాయక సంఘా ల సభ్యులు షాపులను ఏర్పాటు చేసి విక్రయించుకుని లాభం పొందవచ్చని సూచించారు. అన్ని ధరల పెరుగుదలతో భవిష్య త్తులో రసాయనిక వ్యవసాయం భారం కానున్నదని చెబుతూ, ప్రకృతి వ్యవసాయం ఒక నిశ్శబ్ద విప్లవంతో రానున్న రోజుల్లో ప్రజల్లో కచ్చితంగా మార్పును తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముందు ఆయన గ్రామంలో పదేళ్లుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వివిధ రకాల పంటలు పండిస్తున్న అభ్యుదయ రైతు కోగంటి శ్రీరా మ్ ప్రసాద్ ఇంటిని సందర్శించి ప్రకృతి వ్యవసాయం తీరును పరిశీలించారు. ఘనజీవామృతం, ద్రవజీవామృతం తయారీ విధానాన్ని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏపీ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, మండల తహసిల్దారు విమల కుమారి, గ్రామ సర్పంచ్ బండి వెంకటలక్ష్మి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## స్థూల విలువ జోడింపుపై దృష్టి పెట్టండి

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** గురువారం రాష్ట్రములోని వ్యవసాయ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులతో విత్తన సరఫరా యాజమాన్యం, వ్యవసాయ రంగంలో స్థూల విలువ పెంపునకు కార్యాచరణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు వ్యవసాయంలో స్థూల ఆదాయం రూ.65000 కోట్ల సాధిం చే దిశగా ఇప్పటినుండే వ్యవసాయ కార్యాచరణ రూపొందించుకోవాలని తెలియ చేస్తూ, వ్యవసాయ భూములు ఖాళీ పెట్టకుండా మార్చి నెల నుండి జూన్ మాసం వరకు పంపు సెట్లు, బోర్ల ద్వారా చేసే వేసవి పంటల సాగు విధానం ద్వారా వచ్చే ఆదాయం విలువ జోడించే ప్రక్రియకు దోహదపడు తుందని తెలిపారు. రాష్ట్రంలో మారిన వాతావరణ పరిస్థితులలో అక్కడక్కడ కురుస్తున్న తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలను సద్వినియోగం చేసు కుని, బోర్లు, పంపుసెట్ లు వున్న భూములలో పెసర, నువ్వులు, పిల్లి పెసర, మినుము, వేరుశనగ తదితర పంటలసాగు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో వేసవి పంటల సాగుకు 90,000 హెక్టార్ల విస్తీర్ణంను లక్ష్యంగా పెట్టుకున్నామని,కాబట్టి వేసవి పంటల సాగు వివరములను ఈ-పంట లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. గడచిన కొన్ని సంవత్సరాల నుండి రాష్ట్రములోని కొన్ని ప్రాంతాలలో బోర్ల కింద ఈ వేసవి సాగు విధా నం ఆచరణలో వున్నదని, అటువంటి వాటిని తక్షణమే గుర్తించి, తప్పని సరిగా ఈ పంటలో నమోదు చేయాలని ఆదేశించారు. ఏలూరు, యన్.టి. ఆర్ జిల్లాలలోని మామిడి తోటలలో అంతరపంటగా సాగులో వున్న ఉల వలు, ఉత్తర కోస్తా ప్రాంతాల్లో ఖరీఫ్ విత్తనం కోసం సాగుచేసే నువ్వులు, రాయలసీమ జిల్లాలకు వేరుశనగ విత్తనం కోసం నెల్లూరు జిల్లాలో సాగులో వున్న వేరుశనగ పంటల సాగువివరములను సత్వరమే ఈ పంటలో నమో దు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే సాగులో ఉన్నవాటిని మొదటగా గుర్తించటం, బోర్ల కింద మరింత విస్తీర్ణం పెంచే దిశగా ప్రయత్నం చేయాలని ఆదేశించారు. బోర్లు, పంపుసెట్‌లు కింద ఈ వేసవి పంటల సాగు వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా రాష్ట్ర స్థూల ఆదాయానికి ఏ మేర విలువ జోడింపునకు దోహద పడతాయో దిగువ సిబ్బందికి జిల్లా స్థాయిలో కార్యశా లలను నిర్వహించి వారిలో అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధి కారులను కోరారు. సమయం తక్కువుగా వున్న మూలముగా, లక్ష్యం సాధిం చేదిశగా కార్యశాలలలో లోతైన నాణ్యమైన చర్చలతోపాటు శాస్త్రీయ విశ్లేషణ చేసుకుంటూ కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. వేసవి పంట విస్తీర్ణం నామ మాత్రముగా వున్న కర్నూలు, అన్నమయ్య, అనంతపూర్, ప్రకాశం జిల్లా అధికారులను ఆరా తీశారు. ఉద్యాన పంటలు సాగు ఎక్కువుగా వున్న దృష్ట్యా వాటిలో అంతర పంటలుగా పెసర, ఉలవలు సాగుచేయాలని కోరారు. వినయ్‌చంద్, కృపదాస్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి వ్యవసాయ అధికారులు విత్తన చట్టంలోని వివిధ అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి వుండి నకిలీలను అరికట్టాలని కోరారు .

# సీఓడబ్ల్యూఈ ఏపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం








**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (సీఓడబ్ల్యూఈ) ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ విజయవాడ లోని మినర్వా గ్రాండ్‌లో గురువారం కొత్త కార్యవర్గంతో ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని కోవే జాతీయ కార్యదర్శి అపర్ణ, జాతీయ సహాయ కార్యదర్శి రాధికా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు, వ్యాపార అభివృద్ధికి, కోవె చేస్తున్న నిరంతర కృషి ప్రశంసినీయమన్నారు. ప్రత్యేకంగా ఏపీ చాప్టర్ యొక్క దూరదృష్టి గల నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఇది మహిళ సాధికారత సమాఖ్య అనడం కంటే అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కృషి చేస్తున్న మహిళల యొక్క నమ్మకాన్ని సాధించే సంస్థ అని కొనియాడారు. కోవె సంస్థ మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటులో ప్రభుత్వ సహకారం ఖచ్చితంగా ఉంటుందన్నారు. మహిళా చేనేత కార్మికుల ఆరోగ్య పరిక్షల కొరకు హెల్త్ కార్డ్స్ వంటి సదుపాయాలను కల్పించాలని దానికి ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని ఆమె అన్నారు. స్వచ్ఛాంధ్ర లో భాగంగ చేనేత, టైలర్ దగ్గర మిగిలిన క్లాత్ ముక్కలను ఉపయోగించి సంచుల తయారీ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రభుత్వం దీనికి సంబంధించిన వస్తు సామాగ్రిలను, యంత్రాలను కొనుగోలులో రాయితీ అందచేస్తుందని తెలిపారు. ఇదే కాకుండా ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తలకు అందచేస్తున్న పలు సదుపాయాలను రాయితీలను కోవె వారి సభ్యులకు తెలియపరిచి వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చేనేతకు రాబోయే రోజుల్లో మరింత ప్రాముఖ్యం పెరగనుందని, కోవె సంస్థ ద్వారా భవిష్యత్తు లో చేనేత క్లస్టర్ల స్థాపన కు సహకరిస్తామని తెలిపారు. ప్రస్తుతం "చేనేత రథం" అనే ఉపాది హామీ పథకం ద్వార నేరుగా నేతన్నల నుండి ఉత్పత్తులను వాహనాలలో నగరం లోని వీదులలో, అపార్ట్మెంట్ ల వద్ద విక్రయాలను జరిపే కార్యక్రమం చేపట్టామన్నారు. దీనికి ప్రభుత్వ సహకారం తో పాటు పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువ ఉండటం వలను అటు నేతన్నలు ఇటు విక్రయదారులు కూడా ఈ పథకం పట్ల ఆసక్తి చూపుతున్నారని, కోవె సంస్థ ద్వారా ఈ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆసక్తి ఉన్న వారు జౌళి, చేనేత శాఖ వారిని సంప్రదించాలని కోరారు. వీటితో పాటు సాధికారత అంటూ మహిళలు తమ ఆరోగ్యాన్ని పూర్తిగా అశ్రద్ధ చేస్తున్నారని, ప్రతీ మహిళా తనకోసం కొంత సమయం కేటాయించుకోవాలని అప్పుడే ఒక మహిళా వారి కుటుంబానికి ఆదర్శంగా నిలబడగలదని అన్నారు. చివరగా పలు మహిళా వ్యాపార వేత్తలతో కమీషనర్ రేఖా రాణి ముఖాముఖి మాట్లాడారు. అనంతరం ఏపీ కోవె చాప్టర్ నూతన అధ్యక్షురాలు గా యార్లగడ్డ గీతా శ్రీకాంత్, కార్యదర్సులుగా, విజయలక్ష్మి, జయలక్ష్మి, కోశాధికారిగా యాళ్ల పద్మలత ప్రమాణ స్వీకారం చేశారు. ఎగ్జిక్యూటివ్ కమీటీ గా శోభ రాణి, స్వాతి చంద్ర,కోడాలి కవిత,శ్రావణి జెట్టి, లక్ష్మి సుజన, అడ్వైసరి కమిటీ గా మోహిని దేవి, మాలతి, రాజమణి, శ్రీదేవి భాద్యతలు స్వీకరించారు. కోవె ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ నూతన అధ్యక్షురాలు యార్లగడ్డ గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాలలో మహిళా వ్యాపారవేత్తలను అభివృద్ధి పరిచే దిశగా కోవె బృంద సభ్యులందరు కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా ప్రతీ ఇంటినుండి ఒక వ్యాపారవేత్త రావాలన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో వ్యాపార అభివృద్ధి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగానే కోవె ప్రతిష్టాత్మక కార్యక్రమం అయినటువంటి " పౌష్టిక్ " కార్యక్రమం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపు 2000 మంది మహిళలకు తృణ ధాన్యాల ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇవ్వడం జరిగిందని దీని వలన వారికి స్వయం ఉపాధి పొందే అవకాశం ఏర్పడిందని తెలిపారు. యువ మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించే దిశగా కాలేజీ యాజమాన్యాలతో సంప్రదించి పలు కళాశాలల్లో ఇన్క్యుబేషన్ సెంటర్లను స్తాపించి మహిళా విద్యార్థులకు వ్యాపారం పట్ల మక్కువ పెరిగేలా ప్రోత్సాహం, వ్యాపార నైపుణ్యాలను పెంచడానికి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా ఆర్థికంగా పురోగతి సాదిస్తేనే తన కుటుంబం తద్వారా సమాజం వృద్ధిలోకి వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఎంఎస్ఎంఇ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. సుదర్శన్ బాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్, నాబార్డ్ మురారి మోహన్ బెహరా, ఏపీ ఛాంబర్ ప్రెసిడెంట్ పోట్లూరి భాస్కర రావు పాల్గొన్నారు. వీరందరూ భవిష్యత్తు లో కోవె తో కలిసి మహిళల వ్యాపార అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, వారి వ్యాపార అభివృద్ధికి తమవంతు తోడ్పాటు అందిస్తామని తెలిపారు.

# నాసాలో సత్తాచాటిన శ్రీ చైతన్య కృష్ణలంక శాఖ విద్యార్థులు






**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక విజయవాడ శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (యన్‌యస్‌యస్) వారు సంయుక్తంగా నిర్వహించిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో జాతీయ స్థాయిలో ఎంపికయిన విద్యార్థులను అభినందన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ నాసా వారు సంయుక్తంగా నిర్వహించి స్పేస్ కాంటెస్ట్ 2025లో శ్రీచైతన్య వరుసగా 13వ సారి చాంపియన్‌గా నిలిచిందని, ప్రపంచ వ్యాప్తంగా 25 దేశాలు పాల్గొన్న ఈ పోటీలో ఇండియాకు మొత్తం 60 అవార్డులు వచ్చాయని, అందులో 30 అవార్డులు శ్రీచైతన్య విద్యార్థులు సాధించి ప్రపంచ నెం.1గా నిలబెట్టారని, మూడోసారి క్యాష్ అవార్డును గెలుచుకోవడం గర్వకారణమన్నారు. సుమారు 369 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో ఎంపికయిన ప్రాజెక్ట్ కృష్ణలంక శాఖ గెలుచుకోవడం గర్వకారణమన్నారు. ప్రాజెక్టులో సమారు 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు. "ఆస్టెరాయిడ్ మైనింగ్" ప్రాజెక్ట్ ప్రథమ స్థానం గెలుచుకుంది. యం.బలరామ్, కె.దినేష్ మణికంఠ, పి.కార్తీక్, టి శ్రీగిరినందన్, జి.మహేష్, కె.రాఘవేంద్ర, పి హేమంత్ మొదలైన విద్యార్థులు భాగస్వాములుగా నిలిచిన వారికి విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు మెడల్స్, సర్టిపికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈజియం యం.మురళికృష్ణ, ఆర్.ఐ.జె రాజేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్ సురేష్ బాబు, నాసా ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## నేడు మామిడికోళ్ళలో శ్రీ వీరమ్మతల్లి సంబర మహోత్సవం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, మామిడికోళ్ళ గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరమ్మ తల్లి సంబర మహోత్సవం ఏప్రియల్ 11వతేదీ శుక్రవారం జరుపనున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపారు. 100 సం.ల పైబడి మామిడికోళ్ళ గ్రామములో వేంచేసియున్న శ్రీ వీరమ్మతల్లి ఆలయం నిర్వాహకులు ప్రతి సంవత్సరము శ్రీరామనవమి తదుపరి శుక్రవారం శ్రీ వీరమ్మతల్లి సంబర మహోత్సవం నిర్వహిస్తున్నారు. మిక్కిలి మహిమగల తల్లిగా భక్తుల ప్రగాఢ విశ్వాసంతో భక్తితో నిర్వహించే శ్రీ వీరమ్మతల్లి సంబర మహోత్సవం ఏప్రియల్ 11వతేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు గద్దెపూజ, 11 గంటలకు గ్రామ చెరువులో స్నానము చేయించి పుట్టింటికి తీసుకు వెళ్ళడం, మధ్యాహ్నం 3 గంటలకు జమ్మిపూజ కార్యక్రమము, సాయంత్రం 6 గంటలకు శ్రీ వీరమ్మ తల్లి ఆలయం వద్ద అన్న సమారాధన, రాత్రి 10 గంటలకు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా అలంకరించిన వీరమ్మ తల్లి ప్రబలు ఉరేగింపు చేస్తామని, కావున భక్తులందరు సంబరానికి విచ్చేసి అన్న ప్రసాదములు స్వీకరించి వీరమ్మతల్లి దీవెనలు పొందగలరని ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపింది.

## ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ నయీముల్లాకు కృతజ్ఞతలు తెలిపిన విక్కుర్తి



**కోడూరు మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన అవనిగడ్డ – కోడూరు ప్రధాన రహదారి పున నిర్మాణ పనులకు కృషిచేసిన ఆర్.అండ్.బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లాకు పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. మార్చి 4వ తేదీన అమరావతిలోని ఆర్.అండ్.బి ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ నయీముల్లాను విక్కుర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. వారిరువురూ తమ మధ్య గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట శ్రీనివాసరావు అవనిగడ్డ – కోడూరు ప్రధాన రహదారి నిర్మించకపోవడం వలన కోడూరు మండల ప్రజలు పడుతున్న అవస్థలను నయీముల్లా దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత రోడ్డుకు వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని విక్కుర్తికి చీఫ్ ఇంజనీర్ అప్పుడే హామీ ఇచ్చారు. దానిలో భాగంగా గత కొద్ది రోజుల నుంచి కోడూరు – అవనిగడ్డ రహదారి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో గురువారం ఉదయం నయీముల్లాను అమరావతిలో కలిసిన విక్కుర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొండపల్లి బొమ్మ ఖ్యాతిని చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్



### పర్యాటకులకు మధురానుభూతిని మిగిల్చేలా ప్రత్యేక ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో/కొండపల్లి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** హస్త కళాకారుల చేతుల నుంచి జీవం పోసుకొంటూ దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా.. వన్నె తగ్గని సృజనాత్మక సంపదను భావితరాలకు అందించేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ వివిధ శాఖల అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో పర్యటించారు. హస్తకళాకారుల సొసైటీ భవనాన్ని పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయని.. భౌగోళిక, ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క, అత్యంత ప్రాచుర్యం పొందిన బొమ్మలు తదితర విశేషాలను కళాకారులు కళ్లకు కట్టినట్లుగా ప్రత్యక్ష అనుభూతి పొందేలా పర్యాటకులకు వివరించేందుకు ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కొండపల్లిలో పర్యటించే పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.




## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** ఆటోనగర్ గేటు వద్ద గల పాకల్లో నివాసం ఉంటూ కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న దాసరి లక్ష్మి ఇటీవల హత్యాచారంకు గురై హత్య గావించబడిన నేపథ్యంలో గురువారం సాయంత్రం వారి కుటుంబం సభ్యులను టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పరామర్శించి ఆమె భర్త దాసరి మహంకాలికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ బాధితులకు, వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## రోడ్లపై ఆవులను వదిలిన యజమానులకు రూ.10,000 జరిమానా



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు రోడ్లపై ఆవులను వదిలిన యజమానులకు రూ. 10,000 జరిమానా విధించనున్నట్లు తెలిపారు. రోడ్లపై పశువులను వదిలిపెట్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, ప్రమాదాలు సంభవించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ చర్యల్లో భాగంగా, ఆవులను రోడ్లపై వదిలిపెట్టకుండా నియంత్రించేందుకు అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాటిల్ షెడ్ లో గోవుల ఆరోగ్య సంరక్షణ కోసం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్. రెడ్డి పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ రోడ్లపై పశువులను వదిలిపెట్టకుండా సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం, పర్యావరణం పరిరక్షణే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని అన్నారు.

## ఘనంగా కామా బాబురావు జన్మదిన వేడుకలు



**నందిగామ, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** పట్టణం కాకాని నగర్‌లో గురువారం ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో నందిగామ పట్టణ 16వ వార్డు వార్డు పార్టీ అధ్యక్షులు కామ బాబురావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని శుభాకాంక్షలు బాబురావుకు తెలియజేశారు. కేక్ కటింగ్ అనంతరం పలువురు టిడిపి నాయకులు బాబురావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999